

మన భానుపుర
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం
PND 24NEWS
బుధవారం 18 నవంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

సూర్యాపేటలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ప్రజల రక్షణ, సురక్షిత ప్రయాణం, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అత్యం త రద్దీ ప్రాంతమైన ఖమ్మం అండర్‌పాస్ వద్ద నిర్వహి స్తున్న వాహనాల తనిఖీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీల నిర్వహణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలను పోలీస్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. పట్ట ణంలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో వాహనదారులు, పాదచారులు సులభంగా ప్రయా ణించేలా ట్రాఫిక్‌ను క్రమబద్ధీక రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. రోడ్లపై అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే పరిస్థితులను నియంత్రిస్తున్నామని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహనాల తనిఖీల సమయంలో ప్రజలకు, వాహన దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రోడ్లను ఆక్రమించిన వారికి ముందుగా అవగాహన కల్పించి, రహదారులపై ఉన్న ఆక్రమణలను తొల గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

ప్రజలకు, వ్యాపార నిర్వాహకులకు ఎస్పీ విజ్ఞప్తి

పట్టణంలోని దుకాణదారులు, వ్యాపార సంస్థల నిర్వా హకులు తమ వ్యాపార కార్యకలాపాల కోసం రోడ్లను ఆక్రమించవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలు నిలపడం, వస్తువులు ఏర్పాటు చేయడం ద్వారా ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు సహక రించాలని కోరారు. ప్రజల భద్రత, సౌకర్య వంతమైన ప్రయాణం, పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా నిరంతరం చర్యలు కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఎస్ఐలు గోపి, కృష్ణ, కనకరత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా యువత చేరిక



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో పీఎస్ఆర్ సెంటర్, 21వ వార్డు కొత్తగూడెం బజార్‌కు చెందిన చెరుకు మురళి ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి పార్టీలో చేరిన యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, యువతకు అందిస్తున్న ప్రాధాన్యత పట్ల ఆకర్షితులై యువకులు పార్టీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని, పార్టీ ఆశయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ చేరికతో సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి యువత నుంచి మరింత మద్దతు పెరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆరోగ్యశాఖలో ఇక నిర్లక్ష్యానికి తావులేదు

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ఆరోగ్యశాఖలో పనితీరు మెరుగుపర్చేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. ఇకపై వ్యక్తులపై ఆధారపడకుండా వ్యవస్థాగత మార్పులతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యా లయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను గుర్తించి, ప్రాధాన్యతా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నవంబర్ 30 వరకు ప్రతిరోజూ పీహెచ్‌సి లతో పది నిమిషాల పాటు సమీక్ష నిర్వహిస్తానని ప్రకటించారు. ప్రతి అధికారి తన పరిధిలోని కార్యక్రమాలు, బాధ్యతలు, పర్యవేక్షించాల్సిన అంశాలను జాబితా చేసుకోవాలని సూచించారు. వాటిలో అత్యంత కీలకమైన ఐదు అంశాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలన్నారు. మొత్తం పనుల్లో 80 శాతం పురోగతి సాధించేందుకు ఈ ఐదు అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పెండింగ్ పనులు, అత్యవసర అంశాలు, పూర్తి చేసిన కార్యక్రమాల వివరాలను నమోదు చేసుకోవా లన్నారు. నవంబర్ 30 వరకు ప్రతిరోజూ పీహెచ్‌సిల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అధికారి తన పనుల పురోగతిని ఒక పేజీలో రాసుకొని సమావేశానికి రావాలని ఆదేశించారు. ఏ పని పూర్తయింది? ఏది పెండింగ్‌లో ఉంది? ఎంత శాతం పురోగతి సాధించారు? అనే వివ రాలు స్పష్టంగా తెలియజేయాలన్నారు సమీక్షకు హాజరు కాకపోవడాన్ని సహించేది లేదని తేల్చిచెప్పారు.





పైళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

డీఎంహెచ్‌వో కార్యాలయంలో పైళ్ల సర్కులేషన్, అడ్మిని స్ట్రేటివ్ ప్రొసీజర్స్ పక్కాగా ఉండాలని ఆదేశించారు. పైళు ్లనిబంధనలప్రకారం సక్రమంగా రావా లని, ఆఫీస్ ప్రొసీ జర్స్ , క్యాడర్ మేనేజ్ మెంట్‌లో లోపాలు ఉండ కూడదని స్పష్టం చేశారు. పాత కార ణాలు చెబుతూ పనులు ఆలస్యం చేయడాన్ని ఇకపై అంగీకరించబోమన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇమ్యూనైజేషన్, లేబర్ రూముల ఆధునీకరణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రుల వైపు మళ్లించేలా సేవల్లో గణనీయమైన మార్పు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వెక్టర్ బార్న్ వ్యాధుల నియంత్రణ వంటి అంశాల్లో ఆరోగ్యశాఖతో పాటు మున్సిపల్, పంచా యతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. సమస్య ఏ స్థాయిలో ఉంటే అదే స్థాయిలో పరిష్క రించుకోవాలని, ప్రతి చిన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ లేదా డీఎంహెచ్‌వో స్థాయికి తీసుకురావడం సరైన విధానం కాదన్నారు. ఆఫీసులో ఉన్నంతసేపు ఇతర విషయాలు పక్కనపెట్టి విధులపైనే దృష్టి పెట్టాలని హెచ్చరించారు. సానుకూల దృక్పథంతో పనిచేస్తూ ఆరోగ్యశాఖలో మార్పుకు అధికారులు ముందుండాలన్నారు. పనితీరు మెరుగు పర్చుకోని వారిని మారుమూల ప్రాంతాలకు, అవసరమైతే శాఖ వెలుపలికి పంపించే పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు. పాత విషయాలను తవ్వకుండా, నేటి నుంచి పద్ధతి ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో డి ఎం అండ్ హెచ్ ఓ కోటిరత్నం డిప్యూటీ డిఎంహెచ్వో చంద్రశేఖర్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోపాష్టమి సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్



గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గోమాతకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వ హించి, హారతి సమర్పించారు. హిందూ ధర్మంలో గోమాతకు ఉన్న విశిష్టమైన స్థానం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, గోసం రక్షణ ఆవశ్యకతను ఈ సందర్భంగా వివరించారు. గోమాత ను పూజించడం మన సనాతన సంప్రదాయంలో ఎంతో పవి త్రమైన ఆచారమని, గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో గోమాత పట్ల భక్తి భావాన్ని, గోసేవ పట్ల అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కారదర్శి బైరు విజయ కృష్ణ జిల్లా గోరక్షణ కన్వీనర్ చింత వెంకన్న పట్టణ ఉపా ధ్యక్షురాలు చంద్రావతి విశ్వహిందూ పరిషత్ జిల్లా పసు నూరి దినేష్ , జిల్లా సేవా ప్రముఖ మున్నా వెంకన్న ,బజరంగ్ దళ్ సూర్యపేట పట్టణ కన్వీనర్ పున్నం సందీప్ రవీంద్ర చారి, భాస్కర్, ఇందిర, కార్యకర్తలు, హిందూ బంధువులు, భక్తులు పాల్గొని గోమాతకు పూజలు నిర్వహించారు.

మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీకి అభినందనలు

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్‌లోనల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూముల భుజంగరావు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసు కుంటూ, గ్రామసభ లను సమర్థవంతంగా నిర్వహిం చాలని, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ మంచి విజయాలు చేకూ రాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్ని కైన మండల అధ్యక్షులు (గాజులమల్కాపురం) సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిఇటుకల శ్రీను, ఉపాధ్యక్షులు ముత్తినేని శ్రీను, భూక్య జామా నాయక్, ఒగ్గు రవి, కార్యదర్శి పొనుగంటి నరేందర్ నాయుడు కోశాధికారి ధారావత్ కవిత రవీందర్ నాయక్ లు ఉన్నారు. వీరి వెంట లింగాల సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, గూడెపు కుంట లచ్చిరామ్ నాయక్, ధూపహాడ్ నన్నెపంగా కమలమ్మ, మహమ్మదాపురం కొండేటి మౌనిక పవన్, సింగారెడ్డిపాలెం ఒగ్గు కిరణ్, చిన్న గారెకుంట వసంత శ్రీనివాస్, చిన్న సీతారాం తండా చందూలాల్, పొట్లపహాడ్ మేకపోతుల లింగయ్య, మొరసకుంట హుస్సేన్, అనాజిపురం అనుములపూరి నాగయ్య, తంగేళ్లగూడెం వెంకటేశ్వర్లు, అనంతారం శోభ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

భానుపురి /అర్వపల్లి



అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, సిబ్బంది విధులు, పెట్రోలింగ్ నిర్వహణ, కేసుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, కేసుల నమోదు విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రాథమిక విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు భరోసా కల్పిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు నిరం తరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల పరి ధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియం త్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అలాగే పాత నేరస్థులు, నేరాలకు అలవాటు పడిన వ్యక్తులు, షీటర్లు, గంజాయి కేసుల్లో నింది తులుగా ఉన్నవారిపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదే శించారు. గ్లోబల్ జియోట్యాగింగ్ విధానం ద్వారా వారిని పర్యవేక్షిస్తూ, ప్రతి ఒక్కరినీ మ్యాపింగ్ చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరం తరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ తనిఖీలో నాగారం సీఐ నాగేశ్వరరావు, అర్వపల్లి ఎస్ఐ మధు సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణ

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు 37 వ వార్డ్ లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వ హించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరిం చాల్సిన కార్యాచరణ, పట్టభద్రుల ఓటరు నమోదు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జిగా వ్యవహరించిన రాష్ట్ర బిఆర్ఎస్ కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని వార్డ్ నాయకులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవ త్సరాలు గడుస్తున్న అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గత కొన్ని నెలలుగా రైల్వే సాధన కొరకు దీక్షలు చేస్తుంటే ఒక్కరోజు కూడా మద్దతు తెలిపిన దాఖలాలు లేవని విమ ర్శించారు. ప్రజలంతా మళ్లీ బిఆర్ఎస్ పార్టీ రావాలని కోరు కుంటున్నారని తెలిపారు. రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృ తంగా అవగాహన కల్పించాలని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణు లంతా సమన్వయంతో పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. 37 వ వార్డ్ అధ్యక్షులు అనంతుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్గూరి నాగేందర్, ఎల్గూరి బాలు, ఖమ్మం పాటి మధు,ఎండ్ లతీఫ్, ధరావత్ రవి, మాందాస్ అవినాష్, ప్రవీణ్, బాలకృష్ణ, యశ్వంత్, నాగులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత నాటుసారాపై మెరుపు దాడులు

భానుపురి /సూర్యాపేట రూరల్



జిల్లా వ్యాప్తంగా నిషేధిత నాటుసారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే లక్ష్యం తో జిల్లా వరుసగా రెండో రోజు సోమవారం కూడా పోలీసులు మెరుపు దాడులు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీస్ అధికారులు, ప్రత్యేక పోలీస్ బృందాలు సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. ఈ దాడుల్లో మొత్తం 9 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 14 కేసులు నమోదు చేసి 43 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 90 లీటర్ల నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటుసారా తయారీ కేంద్రాలు, విక్రయాలపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాం. ఆదివారం రోజున జిల్లా వ్యాప్తంగా కొనసాగిన దారిలో ఏడు కేసులు నమోదు చేశామని సోమవారం రెండవ రోజున కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 14 కేసులు నమోదు చేశామని తెలిపారు.

-నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు..

-రూ.5 లక్షల కూచికత్తుపై సంవత్సర కాలానికి బైండోవర్

నాటుసారా తయారీ, విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి హానికరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు. ఇలాంటి కేసుల్లో పట్టుబడిన వారిని మళ్లీ నేరాలకు పాల్పడకుండా ఉండడానికి ఐదు లక్షల కూచికతపై ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. నాటుసారా తయారీ కేంద్రాలు నిర్వహించే వారిని, విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నిందితులను రూ.5 లక్షల పూచీకత్తుతో బైండోవర్ చేసే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా నాటు సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమా చారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియ జేయాలని, నాటుసారా రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. డయల్ 112, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్స్ 8712686026, 8712686057 కు సమాచారం ఇవ్వాలి.

ఏబిపిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



భానుపురి /సూర్యాపేట కల్చరల్

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ, ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ పిలుపు మేరకు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏ బి ఏ పి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యంరాజు రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి శ్రీనివాస్ స్వామి లు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయస్థాయిలో వలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నవంబర్ 16వ తేదీ నుండి జనవరి 18 వరకు ధర్మ ప్రచార సభ ద్వారా శబరిమలకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వఇస్తున్నామన్నారు. ఏ బి ఏ పి సొంత భవనం నిర్మించుకొని అందులో నే అన్నదానం శబరిమల నూతన మెల్ శాంతులతో ప్రారంబొత్సవం చేసుకోవడం జరిగిందని సూర్యాపేట లోని అయ్యప్ప స్వామిభక్తులు అన్నదాన కార్యక్రమం నకు, భవన నిర్మాణం నకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ ఓ చౌదరి రెడ్డి , సభ్యులు, మట్టపల్లి రాధాకృష్ణ,సిద్దప్ప, గుణగంటి శ్రీనివాస్, మాలి లింగారెడ్డి, గుండేటి లక్ష్మణ్ నిమ్మల శ్రీనివాస్, సందీప్ స్వామి,ముంతా శ్రీను, , ఏ రాంబాబు, నిమ్మగడ్డ జనార్దన్, అరవింద్, ఫణిందర్, రాచకొండ కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19 నుండి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



కుటుంబంలో ఆర్జించే వ్యక్తి చనిపోతే కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం" ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని" అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ తెలిపారు. జిల్లాలోని అన్ని కుటుం బాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉంద ని, ఈనెల 19 నుండి వచ్చే నెల 20 వరకు ఆన్లైన్ ద్వారా "ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకానికి" దరఖాస్తు చేసు కోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహ సిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే వ్యక్తి కుటుంబాన్ని పోషించే వ్యక్తి అయి ఉండాలని, 18 నుండి 59 సంవత్సరాల లోపు వయసున్న వారు అర్హులని, కుటుంబం లో పోషించే వ్యక్తి మరణించినట్లయితే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు, కుటుంబం ఆర్థికంగా ఇబ్బందు లకు గురి కాకుండా భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభు త్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వయసు దృవీ కరణకు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందని, పేద ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని తెలి పారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి భీమా పొందే వ్యక్తిగా ఉంటారని, కుటుంబంలోని వారు సభ్యులుగా ఉంటారని ఒకరి కంటే ఎక్కువ నామినీలు ఉండవచ్చని, అయితే కుటుం బ పెద్ద నామినీ పేర్లు సమర్పించాల్సి ఉంటుందని, కుటుంబ పెద్ద చనిపోతే 5లక్షల రూపాయల జీవిత బీమా అందు తుందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి చార్జీలు, ఫీజులు,ప్రీమియంలు చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డు ,ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిం దని తెలిపారు. ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభమవుతుందని, వచ్చేనెల 20 వరకు ఈ పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకు ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అలాగే మున్సిపల్ వార్డు కార్యా లయాలలో దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాటు చేయాలని అదేశించారు. ప్రతి కేంద్రంలో ఒక సెంటర్ ఇన్చార్జి ని నియమించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో నమోదు చేయాలని, 3 నుండి 4 క్లస్టర్లు కలిపి ఒక సూపర్వైజర్ ఉంటారని , వీరు గ్రామ పంచాయతీ వారిగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం ఆన్లైన్ దర ఖాస్తులలో రేషన్ కార్డు ఆధారంగా ముందుగానే వివరాలన్నీ నమోదు చేయబడి ఉంటాయని, ఈ పథకం కింద దరఖాస్తుల వివరాలను. ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, అయితే కుటుంబంలో పోషించే వ్యక్తి, అలాగే నామిని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, నామి ని మైనర్ అయినట్లయితే బీమా పొందే వ్యక్తి సమ్మతించిన వారిని నామినిగా ఏర్పాటు చేయొచ్చని స్పష్టం చేశారు. అప్లికేషన్ తో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేయాలని, వీటన్నిటిని మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, హార్డ్ కాపీలు ఎంపీడీవో కార్యా లయంలో భద్రంగా ఉంచాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసే వారి కి సంబంధించి ఇటీవల ఫోటోలు కానీ లేదా ఎలాంటి డిక్లరేషన్ కానీ తీసుకోవాల్సిన అవసరం లేదని, అప్లికేషన్, రేషన్ కార్డు, ఆధార్ ఉంటే సరిపోతుందని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో ఇందిరమ్మ కుటుంబ జీవితా భీమా పథకం గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాలని , ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ భీమా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నవంబర్ 19 నుండి డిసెంబర్ 20 వరకు పూర్తి చేయాలని, మండల ప్రత్యేక అధికారులు ఈ పథకాన్ని ప్రతిరోజు స్వయంగా పర్యవేక్షించాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఒకేసారి ప్రారంభం కావాలని చెప్పారు. సూపర్వైజర్ అధికారులుగా ఎంపీడీవో, ఎంఈఓ, తహసిల్దార్, ఏఈపిఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఎంపీవోలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పి సిఈఓ శిరీష, సిపిఓ కిషన్, మున్సిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి, డిఎల్పివో తదితరులు ఉన్నారు.

ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశాలను జయప్రదం చేయండి

భానుపురి /సూర్యాపేట టౌన్.

భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జయ భాస్కర బాంకెట్ హాల్లో ఈనెల 20, 21 తేదీలలో జరిగే ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యవర్గ కార్య దర్శి వర్గ సమావేశాల ను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపు నిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగింది.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ వరంగల్ జిల్లా నర్సంపేటలో 1984 ఏర్పడిన ఎం సి పి. భారత దేశం లో 12 రాష్ట్రాలకు విస్తరించి వివిధ కమ్యూనిస్టు పార్టీలు ఎం సి పి ఐ లో చేరి 2006 సంవత్సరంలో కమ్యూనిస్టు ఐక్యత వేదికగా ఎం సిపిఐ యు పార్టీగా ఏర్పడి నాటినుండి నేటి వరకు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ. కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే, కలలుగన్న ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కమ్యూనిస్టుల ఐక్యత కోసం ప్రజా సమస్యలపై పనిచేస్తూ అన్ని కమ్యూనిస్టు పార్టీ లను ఐక్యం చేయడానికి ఎం సిపిఐ యూ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు రెండు రోజులపాటు జరిగే సమావేశాలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్. పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి లతో పాటు 22 జిల్లాలనుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజ రవుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా నాయ కులు లింగంపల్లి పంచాయతీరాజ్, ఈరి వీరన్న, ఈ దూరి వీర పాపయ్య, చందుపట్ల పవన్ కుమార్, వేముల పెద్ద నరసయ్య, నలుగురి రమేష్, నక్క శ్రీనివాస్,ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.